Since 2004
పిడికిలి
The Peoples Paper
ఆదివారం 19 - 07 - 2026

## రూ.3 కోట్లతో బీబీనగర్ మండలంలో బీటి రోడ్డు పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామం నుండి యాపగాని తండా వరకు రూ.3 కోట్ల వ్యయంతో చేపట్టనున్న నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాలతో పాటు తండాల సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. తండాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో నాణ్యమైన రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేస్తోందని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో ప్రజల మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని విమర్శించిన ఎమ్మెల్యే



ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం మరియు అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోందన్నారు. ఉద్యోగాల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయాలకు ప్రజలు సమాధానం చెబుతారని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, మహిళా సంక్షేమ పథకాలు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి వంటి కార్యక్రమాలను వేగంగా అమలు చేస్తోందని తెలిపారు. భువనగిరి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి తండా అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీబీనగర్ పిఎసిఎస్ చైర్మన్ పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ , మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తి రెడ్డి గారు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల, గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# యువ సంగ్రామ సదస్సుకి బారి జన సందోహం

### బి. ఆర్.ఎస్ శ్రేణులో కొత్త ఉత్సాహం

**తెలంగాణ :** సరూర్‌నగర్ స్టేడియంలో జరిగిన "యువ సంగ్రామ సదస్సు"కు వేలాదిగా నిరుద్యోగ యువత, విద్యార్థులు, మహిళలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై సభను విజయవంతం చేశారు. ఈ సభకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలు, ఉద్యోగాల కల్పన, జాబ్ క్యాలెండర్, ఉద్యోగ నోటిఫికేషన్ల అమలులో జరిగిన జాప్యాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకు, ప్రతి హామీ అమలయ్యే వరకు బీఆర్ఎస్ పార్టీ యువత పక్షాన నిలబడి నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.సభకు హాజరైన నిరుద్యోగ యువత, విద్యార్థులు తమ సమస్యలను గళమెత్తి వినిపిస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సభలో కనిపించిన అపూర్వ జనసందోహం, క్రమశిక్షణ, ఉత్సాహం, ప్రజల పోరాట స్ఫూర్తి కార్యక్రమాన్ని మరింత





విజయవంతం చేశాయి. ప్రజల ఆశయాలకు అండగా నిలవాలనే సంకల్పంతో ఈ సభ ముందుకు సాగింది.ఈ కార్యక్రమానికి హాజరై సభ విజయవంతానికి సహకరించిన పార్టీ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర నాయకులు, ప్రజాప్రతినిధులు, నిరుద్యోగ యువత, విద్యార్థులు, మహిళలు, ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఎల్బీనగర్ శాసనసభ్యులు శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలు చూపిన అపూర్వ ఆదరణ, విశ్వాసం తమపై మరింత బాధ్యతను పెంచిందని పేర్కొంటూ, ప్రజా సమస్యల పరిష్కారం, నిరుద్యోగ యువత హక్కుల సాధన కోసం బీఆర్ఎస్ పార్టీతో కలిసి నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతామని వారు స్పష్టం చేశారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన లో ప్రజలు పాల్గొని విజయవంతం చేయండి

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు పిలుపు

**తెలంగాణ :** జూలై 19 న ఆదివారం,రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి, శ్రీనివాసరెడ్డి అశ్వాపురం పర్యటన,లో భాగంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చిన అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంత్రి పొంగులేటి, శ్రీనివాసరెడ్డి పర్యటన,ఉదయం గం!!10-30 ని !! లకు గొందిగూడెం ఆశ్రమ పాఠశాలలో 2.5 కోట్లతో నిర్మిస్తున్న పాఠశాలభవనంనకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు.11-00 గంటలకు 22 కోట్లతో నిర్మించిన అశ్వాపురం నుండి మొండికుంట వయా గొందిగూడెం వరకు, బీటీ డబుల్ రోడ్డు ను ప్రారంభిస్తారు.అనంతరం, అదే ప్రాంతంలో కార్నర్ మీటింగ్ లో, ఎమ్మెల్యే పాయం,వెంకటేశ్వర్లు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాట్లాడుతారు.అనంతరం 11-30 ని, లకు అమ్మగారిపల్లి పంచాయతీ కార్యాలయ భవనం నిర్మాణం కొరకు



భూమిపూజ,కార్యక్రమంలో,పాల్గొంటారు.కావున, మండలంలో ని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్ లు ఉపసర్పంచ్ లు వార్డు సభ్యులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ, అనుబంధ సంఘాల నాయకులు, మరియు మహిళా, సోదరీమణులు, ఎన్ ఎస్ యు ఐ /ఐ ఎన్ టి యు సి, తో సహా అన్ని విభాగాల నాయకులు తప్పకుండా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుతూ. ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు అందరూ రావలసిందిగా,ఓరుగంటి రమేష్ బాబు కోరారు.

# లోకకవి అందెశ్రీ భావితరాలకు చిరస్మరణీయ స్ఫూర్తి

### రవీంద్రభారతిలో ఘనంగా అందెశ్రీ జయంతి వేడుకలు -- తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో విశిష్టుల నివాళి

**తెలంగాణ :** తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో, తెలుగు భాషా చైతన్య సమితి ఆధ్వర్యంలో లోకకవి అందెశ్రీ జయంతి వేడుకలు శనివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. సాహితీవేత్తలు, కవులు, విద్యావేత్తలు, తెలుగు భాషాభిమానుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం సాహిత్య వైభవాన్ని ప్రతిబింబించింది.కార్యక్రమానికి తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ ఎన్. బాలాచారి అధ్యక్షత వహించగా, తెలంగాణ ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం విశిష్ట అతిథిగా, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ శర్మ రాధాకృష్ణ ఆత్మీయ అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమాన్ని తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షుడు పీ. బడేసాబ్ సమన్వయం చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎన్. బాలాచారి మాట్లాడుతూ, అందెశ్రీ రచనలు భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, తెలంగాణ ఉద్యమానికి ఆయన రాసిన పాటలు ప్రజల్లో చైతన్యం నింపి ఉద్యమానికి దిక్సూచిగా నిలిచాయని పేర్కొన్నారు. పాఠశాల విద్యను పూర్తిగా అభ్యసించకపోయినా, సమాజాన్ని లోతుగా



అధ్యయనం చేసి ప్రజల భావజాలాన్ని తన కవిత్వంలో ప్రతిబింబించిన అసామాన్య ప్రజాకవి అందెశ్రీ అని కొనియాడారు.విశిష్ట అతిథి ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం మాట్లాడుతూ, విలువలతో కూడిన జీవితాన్ని గడిపిన అక్షరశిల్పి అందెశ్రీకి నివాళులర్పించడం ప్రతి తెలుగు వ్యక్తి బాధ్యత అని అన్నారు. ఆయన రాసిన ప్రతి కవిత, ప్రతి పాట సమాజం నుంచే పుట్టిందని, ప్రజల జీవన సత్యాలను ప్రతిబింబిస్తుందని తెలిపారు.అందెశ్రీకి చరిత్రలో చిరస్థాయి గుర్తింపు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని పేర్కొంటూ, ఒక సాధారణ ప్రజాకవికి రాష్ట్ర స్థాయి గౌరవాన్ని తీసుకువచ్చిన నాయకుడిగా



ఆయన నిలిచారని, ఇందుకు సాహిత్య సమాజం ముఖ్యమంత్రికి రుణపడి ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు కవులు, రచయితలు, సాహితీవేత్తలు, విద్యావేత్తలు, కళాకారులు, తెలుగు భాషాభిమానులు పాల్గొని లోకకవి అందెశ్రీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. సభలో అందెశ్రీ సాహిత్య విశిష్టత, తెలంగాణ ఉద్యమంలో ఆయన పాటల పాత్ర, తెలుగు భాషాభివృద్ధిలో ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు. కార్యక్రమం సాహిత్య, సాంస్కృతిక ఉత్సాహం నడుమ విజయవంతంగా ముగిసింది.

## నాదర్ గుల్ లో కనుల పండువంగా 'శ్రీ గుప్త జలవారాహి దేవి' నవరాత్రి ఉత్సవాలు

### శోభాయమానంగా అమ్మవారి శోభాయాత్ర

**పిడికిలి/మహేశ్వరం, జూలై 18:** బడంగ్ పేట్ సర్కిల్ నాదర్ గుల్ లో కొలువు తీరిక శ్రీశ్రీశ్రీ కృత్య ప్రత్యంగిరా దేవి తాంత్రిక పీఠం ఆధ్వర్యంలో శ్రీ గుప్త జలవారాహి దేవి నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా, కన్నుల పండువగా సాగుతున్నాయి. దేవి నవరాత్రి మహోత్సవాలలో భాగంగా శనివారం నాలుగవ రోజున అమ్మవారు శ్రీశ్రీ కిరాతవారాహి దేవి అవతార రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.పీఠాధిపతి, గురువు అయిన శ్రీశ్రీశ్రీ సదాపూర్ణి కృత్య ఆనందం తంత్రి అయ్యర్ దివ్య ఆధ్వర్యంలో శనివారం కిరాత వారాహి దేవి యజ్ఞ హోమాదులను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం పీఠం ప్రాంగణం నుండి అమ్మవారి శోభాయాత్ర ఊరేగింపు అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించారు. అహ్లాదకరంగా సాగిన ఊరేగింపు పీఠం నుంచి బయలుదేరిన ఈ శోభాయాత్ర నాదర్ గుల్ గ్రామ దేవత ఆలయం వరకు కొనసాగింది. భక్తుల జన సందోహం, మంగళవాయిద్యాలు, ఆధ్యాత్మిక జయజయధ్వానాల మధ్య భక్తిమయ వాతావరణంలో, ఎంతో ఆహ్లాదకరంగా ఈ యాత్ర సాగింది. అమ్మవారిని దర్శించుకోవడానికి స్థానిక ప్రజలు, భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పీఠంలో ప్రతిరోజూ నిర్వహించే ప్రత్యేక పూజలు, హోమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయని, ఈ ఉత్సవాలు నాదర్ గుల్ పరిసర ప్రాంతాలలో ఆధ్యాత్మిక శోభను సంతరింపజేశాయని పీఠ నిర్వాహకులు తెలిపారు.





# గిరిజన మహిళలపై అటవీ శాఖ అధికారుల దాడులు అమానుషం ఖండించిన మాలమహానాడు జిల్లా కార్యదర్శి కాలవ సంసాన్

**తెలంగాణ :** అశ్వాపురం మండలంలోని మనుబోతుల గూడెం, గ్రామపంచాయతీ పరిధిలోని వేములూరు గ్రామంలో గిరిజనులపై అటవీ శాఖ అధికారులు చూపుతున్న అమానవీయ ప్రవర్తన, దౌర్జన్యకాండను మాలమహానాడు తీవ్రంగా ఖండించింది. ఎన్నో తరతరాలుగా అడవులను నమ్ముకుని జీవిస్తున్న గిరిజనులపై అటవీ అధికారులు చేస్తున్న దాడులు, వారిని భయాందోళనకు, గురిచేయడం, అత్యంత, హేయమైన, చర్య, అని,గిరిజనుల జీవనాధారమైన పోడు భూములను లాక్కోవాలని చూడటం, వారిని వేధించడం అమానుషం. ప్రభుత్వాలు, అధికారులు గిరిజనులకు అండగా ఉండాల్సింది పోయి, వారిపైనే దౌర్జన్యాలకు దిగడం కొంతమంది ఫారెస్ట్ అధికారుల వైఫల్యానికి నిదర్శనం. ఈ ,ఘటన,పై,మాలమహానాడు,నాయకులు సంసోన్ తీవ్రంగా ఖండిస్తున్నామని,తెలుపుతూ గిరిజనుల ప్రాథమిక హక్కులను కాలరాసే అధికారులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని, గిరిజనుల సమస్యలను పరిష్కరిం చాలని, వారికి రక్షణ కల్పించాలని కోరారు. లేనిపక్షంలో మాలమహానాడు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని జిల్లా మాల మహానాడు కార్యదర్శి కాలవ సంసొన్, హెచ్చరించారు.



## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ ఆడిట్

### సోషల్ ఆడిట్ దృశ్యం




**తెలంగాణ :** తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సోషల్ ఆడిట్ కార్యక్రమాన్ని ప్రతినిధి ఎం అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు బండారి సత్యం తెలిపారు. తనిఖీలో భాగంగా పాఠశాల పరిసరాలను పరిశీలించడంతోపాటు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు.పాఠశాలకు సంబంధించిన పలు రికార్డులను, రిజిస్టర్ లను పరిశీలించారు. విద్యార్థులతో సమావేశమై విద్యాబోధన గురించి అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తునికి లక్ష్మీరామిరెడ్డి, ఏఏపీసీ చైర్మన్ లక్ష్మీనరసమ్మ ,ఉపాధ్యాయులు ఎల్. గీత, ఎం. శ్రీనివాస్, షేక్ బికం సాహెబ్, కచ్చి గళ్ళ మల్లయ్య, సిహెచ్ .విజయ్ కుమార్, ఎన్. వసంత, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్

### సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న దృశ్యం



**తెలంగాణ :** తుర్కపల్లి మండలం ఇంద్రనగర్ గ్రామంలో సిసి రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ రాగుల లక్ష్మీ రామచంద్రయ్య ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద 10 లక్షల రూపాయలు మంజూరు కావడంతో అట్టి నిధులతో సిసి రోడ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిపరిచే విధంగా కృషి చేస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లపు యాదలక్ష్మి రాములు, వార్డు సభ్యులు గుర్రాల ప్రశాంత్, డాగ్ నాగేష్, మోర శ్రీను ,మోర శిరీష, మోర విజయలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేయడం అభినందనీయం

### నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న దృశ్యం

**తెలంగాణ :** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేయడం అభినందనీయమని గ్రామ సర్పంచ్ పుట్ట సాయిలు ముదిరాజ్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం గోపాలపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఇండియన్ ఇమ్మోలాజికల్ ఫార్మా కంపెనీ వారి సహకారంతో లక్ష రూపాయల విలువ గల నోట్ బుక్స్ ను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందుతుందని దాతలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సహకారం అందించడం సంతోషంగా ఉందని అన్నారు .ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండబోయిన శ్రీశైలం, వార్డు సభ్యులు కాశబోయిన కనకమ్మ, చిలక సంతోష, మల్లెబోయిన అశోక్, నారం కృష్ణవేణి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## వైద్య ఖర్చులకు సుస్మిత కుటుంబానికి 5 లక్షల ఎల్ ఓ సీ ను అందజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**తెలంగాణ :** మణుగూరు మండలం సమితి సింగారం గ్రామానికి చెందిన పోతురాజుల సుస్మితకు రూ.5. లక్షల రూపాయల విలువైన ఎల్ఓసీ ఎల్ ఓ సి, ను పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మణుగూరు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పేద మరియు అవసరమైన కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తూ అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సహాయాన్ని అందజేస్తోందని తెలిపారు.ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, అవసరమైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే పాయం పేర్కొన్నారు.

## 'యూవ సంగ్రామ' సదస్సు సక్సెస్

**పిడికిలి/మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గ సరూర్ నగర్ స్టేడియంలో శనివారం జరిగిన యూవ సంగ్రామం సభ భారీ సక్సెస్ ఐయింది . ఇట్టి సభకు బీఆర్ఎస్ అగ్ర నేత కేటీర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సదస్సులో భాగంగా ఎల్ బి నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆదేశాలమేరకు చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ నుంచి భారీ ఎత్తున 800 మంది యువకులు, బిఆర్ఎస్ నాయకులతో ర్యాలీగా సభకు వెళ్లి విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, సాయి ప్రశాంత్, జలంధర్, పులి కిరణ్,, శ్రీనివాస్,టింకు,శ్రీధర్, నరేష్,గణేష్, అఖిల్,సింహాద్రి,నాగరాజు, హరీష్, మహేష్, రాకేష్, కృష్ణ,డేవిడ్,రాజు లతో పాటుగా పలువురు యువకులు పాల్గొన్నారు.



## 'యువ సంగ్రామ' సదస్సుకు తరలిన బాలాపూర్ బీఆర్ఎస్ శ్రేణులు



**పిడికిలి/మహేశ్వరం, జులై 18:** జిహెచ్ఎంసి పరిధిలోని సరూర్‌నగర్ లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యువ సంగ్రామ సదస్సుకు బాలాపూర్ 62వ డివిజన్ కు చెందిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. యువత ఎదుర్కొంటున్న సమస్యలపై గళమెత్తడం, యువతకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడమే ప్రధాన లక్ష్యంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంల, సదస్సును విజయవంతం చేసేందుకు బాలాపూర్ డివిజన్ నాయకులు, యువకులు అత్యంత ఉత్సాహంతో భారీ కాన్వాయ్‌తో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, గుండోజి రఘునందన్ చారి, చిగురింత పెద్ద నరసింహారెడ్డి, అత్తాపురం శ్రీనివాసరెడ్డి, జూకంటి సురేష్ గౌడ్, మున్నా, అరవింద్ గౌడ్, హరి గౌడ్, విజయ్, శివ, పాండు, నరేందర్, రవి, పోరెడ్డి వెంకట్ రెడ్డి, సిల్వేరి సాంబశివ, రాళ్లబండి కుమార్ గౌడ్, బద్రి నాయక్, రమేష్ నాయక్, తిరుపతి నాయక్, సత్తార్, అమర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

